ఇన్విజిలేటర్లు స్పష్టంగా చెప్పిన తర్వాతే ఈ ప్రశ్నపత్రాన్ని తెరవాలి.

**CODE : XXXXXXXXXXXXXXXX**

# పేపర్–1

## (స్క్రీనింగ్ టెస్ట్)

సమయం : గంటన్నర | మార్కులు : 120

# సూచనలు

1. మీకు అందజేసిన ప్రశ్నపత్రం సరిగా ఉందో, లేదో పరీక్ష ప్రారంభానికి ముందే సరిచూసుకోండి. ఏదైనా పేజీ కానీ ప్రశ్న కానీ అచ్చు కాకపోతే మీకు వచ్చిన ప్రశ్నపత్రాన్ని ఇన్విజిలేటర్‌కి ఇచ్చి మరొకటి తీసుకోండి.

2. ఇందులో మొత్తం 120 ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు **ఎ, బి, సి, డి** ల రూపంలో నాలుగు జవాబులున్నాయి. జతపరచండి తరహా ప్రశ్నలకు ఎ, బి, సి, డి, లకు బదులు 1, 2, 3, 4 లు ఉంటాయి. మీకు సరైనది అనిపించిన ఒకే ఒక్క సమాధానాన్ని మాత్రమే ఎంపిక చేసుకోండి. (ఒకటి కంటే ఎక్కువ జవాబులు సరైనవనిపిస్తే వాటిలో అన్నిటికన్నా కచ్చితమైన సమాధానాన్ని మాత్రమే ఎంచుకోండి.)

3. ప్రశ్నపత్రంలోని ప్రశ్నల్ని చదువుతూ... మీకు అందజేసిన OMR ఆన్సర్ షీట్‌లో సమాధానాలు గుర్తించండి. సమాధానాలు గుర్తించే ముందు OMR షీట్‌లో ఉన్న సూచనలన్నీ చదవండి.

4. **తప్పు సమాధానాలకు మార్కుల కోత ఉంటుంది. ప్రతి తప్పు జవాబుకూ పావు మార్కు తీసివేయడం జరుగుతుంది.**

5. పరీక్ష రాసిన అనంతరం OMR పత్రాన్ని విధిగా ఇన్విజిలేటర్‌కు అందజేయాలి. పరీక్ష చివరి వరకూ ఉండేవారు ప్రశ్నపత్రాన్ని తమ వెంట తీసుకువెళ్లవచ్చు.

**ఈ కింది పేరాను చదివి (1–5) ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి.**

తెలుగు ప్రాంతాలను ఏలిన తొలి రాజ వంశీయులైన శాతవాహనులు క్రీస్తు పూర్వం మూడో శతాబ్దం నుంచి క్రీస్తు శకం మూడో శతాబ్దం వరకు సుమారు అయిదు వందల సంవత్సరాలు పరిపాలించారు. వీరి కాలంలో ప్రాకృతం రాజభాషగా, తెలుగు దేశభాషగా వ్యవహారంలో ఉన్నాయి. గుణాఢ్యుడు ఒకటో శతాబ్దంలో రాజుగా ఉన్న హాలుడి ఆస్థానంలో ఉన్నాడు. మరో ఆస్థాన కవి అయిన శర్వవర్మతో ఏర్పడిన వివాదంలో ఓడిపోయి, తాను ప్రతిజ్ఞ చేసినట్లుగా సంస్కృత, ప్రాకృత భాషలను, దేశభాష అయిన తెలుగును పరిత్యజించి, తనకు రచనపై ఉన్న అభిలాషను అణచుకోలేక పైశాచీ ప్రాకృతంలో బృహత్కథను రచించాడు. ప్రాకృత ఉపభేదాల్లోనిది పైశాచీ భాష. గుణాఢ్యుడి కథ వల్ల శాతవాహన యుగంలో ప్రజల భాషగా తెలుగు వ్యవహారంలో ఉన్నట్లు తెలుస్తోంది.

**1)** పరిత్యజించు అంటే ఏమిటి?

ఎ) సన్యసించు బి) మరచిపోవు

సి) ఓడిపోవు డి) పూర్తిగా విడిచి పెట్టు

**2)** ఏ భాష ఉపభేదాల్లో ఒకటి పైశాచీ భాష?

ఎ) సంస్కృతం బి) తెలుగు

సి) హిందీ డి) ప్రాకృతం

**3)** గుణాఢ్యుడు ఏమని ప్రతిజ్ఞ చేశాడు?

ఎ) తాను ఓడిపోతే పైశాచీ ప్రాకృతంలో బృహత్కథను రాస్తానని

బి) తాను ఓడిపోతే సంస్కృత, ప్రాకృత, తెలుగు భాషలను పరిత్యజిస్తానని

సి) తాను ఓడిపోతే తెలుగు భాషను వ్యవహార భాష చేస్తానని

డి) తాను ఓడిపోతే తెలుగు భాషను ప్రజల భాష చేస్తానని.

**4)** 'కోరిక' అనే పదానికి సమానార్థకంగా పై పేరాలో ఉన్న పదం ఈ కింది వాటిలో ఏది?

ఎ) వివాదం బి) అభిలాష

సి) విశదం డి) విస్తరించు

**5)** శాతవాహనుల కాలంలో దేశభాష ఏది?

ఎ) సంస్కృతం బి) ప్రాకృతం

సి) తెలుగు డి) పైశాచీ ప్రాకృతం

**ఈ కింది ప్రశ్నలు (6–15) చదివి తగిన సమాధానాలను గుర్తించండి.**

**6)** పెళ్లికి వెళుతూ ఇది చంకన పెట్టుకొని వెళ్లినట్లు? అంటే ఏది?

ఎ) బ్యాగు బి) కుక్కపిల్ల

సి) పెళ్లి సామగ్రి డి) పిల్లి

**7)** 'మితిమీరిన స్వేచ్ఛతో సంచరించు' అనే అర్థంతో వాడే జాతీయం ఏది?

ఎ) తామరతంపర బి) అరాచకత్వం

సి) విచ్చలవిడి డి) అపూర్వం

**8)** 'పని చేయడానికి సిద్ధపడు' అనే అర్థం వచ్చే విధంగా ఏ పదాన్ని ఉపయోగిస్తారు?

ఎ) సమాయత్తం బి) పోరాటం

సి) కాలగర్భం డి) ఉపాధి

**9)** ఈ కింది వాటిలో పోతన రచన ఏది?

ఎ) భారతం బి) రామాయణం

సి) భాగవతం డి) విష్ణుకథ

**10)** మహాభారతంలోని ద్రోణుడు అంటే ఎవరు?

ఎ) పాండవుల గురువు

బి) కౌరవుల గురువు

సి) ఎ, బి ల్లోని అందరికీ గురువు

డి) శ్రీరాముడి గురువు

**11)** వ్యాపించు అనే అర్థంతో వాడే పదం ఏమిటి?

ఎ) విచారించు బి) విస్తరించు

సి) వికసించు డి) వినోదించు

**12)** 'కనువిప్పు' కలగడం అంటే ఏమిటి?

ఎ) కంటిచూపు రావడం

బి) జ్ఞానోదయం

సి) ఏమీ తెలియకపోవడం

డి) జ్ఞానహీనత

13) 'మిక్కిలి కోపాన్ని ప్రదర్శించు' అనే సందర్భంలో వాడే జాతీయం ఏది?

ఎ) చిటపటలాడు　　బి) తలదన్ను

సి) అస్తవ్యస్తం　　డి) ఆడిపోసుకొను

14) చదువు తప్ప మరో ధ్యాస లేని వాడిని ఏమంటారు?

ఎ) పుస్తకాల వీరుడు　　బి) పుస్తకాల మాలోకం

సి) పుస్తకాల గని　　డి) పుస్తకాల పురుగు

15) కొద్దిపాటి కూడా లేదని చెప్పడాన్ని ఏవిధంగా చెప్పవచ్చు?

ఎ) అసలు లేదు　　బి) గుప్పెడంత

సి) ఆవగింజంత　　డి) చెంచాడు

**ఈ కింది వాటిలో (16–20) సరైన వాక్యాలను గుర్తించండి.**

16) ఎ) భళా! ఇది ఎంత చెత్తగా ఉందో!

బి) పిల్లల అల్లరితో తరగతి నిశ్శబ్దంగా ఉంది.

సి) ఇంక నువ్వు దయచేయవచ్చు.

డి) ఆ రాజు కఠినంగా శిక్షించే కరుణామూర్తి.

17) ఎ) వాడు రేపు ఉదయం రైలుకి వెళ్లాడు.

బి) అందరూ అరణ్యాలను రక్షించాలి.

సి) పెద్దల మాటలను అగౌరవపరచాలి.

డి) ఛీ..ఛీ.. ఇంత అద్భుతమా?

18) ఎ) వర్షాలు కురిసి పంటలు బాగా ఎండిపోయాయి.

బి) పన్నుల భారంతో ప్రజలు సంతోషించారు.

సి) సమాజ వినాశనానికి మంచి రచనలు చేయాలి.

డి) సత్కథలతో మంచి నడవడిక అలవడుతుంది.

19) ఎ) మధురమైన పద్యం ఆనందాన్ని ఇస్తుంది.

బి) చెట్ల నిండా పువ్వులు కాసి నిండుగా ఉన్నాయి.

సి) అతడి కంటే ముందు పుట్టిన ఆమె అతడి చెల్లెలు.

డి) బంధుమిత్రులు సంబరాలు చేసుకొని బాధపడ్డారు.

20) ఎ) అతడు కోపంతో పళ్లు కిలకిల కొరికాడు.

బి) వారి మధ్య ఎలాంటి విబేధాలు లేవు.

సి) ఆయన సౌమ్యంగా మందలించారు.

డి) వారు అన్యోన్యంగా కొట్లాడుకున్నారు.

**ఈ కింది వాటిలో (21–22) అక్షర దోషం లేని పదాన్ని గుర్తించండి.**

21) ఎ) అసహ్యం　　బి) అసయం

సి) అసయ్యం　　డి) అసహేయం

22) ఎ) మధ్యాన్నం　　బి) మధ్యాహ్నం

సి) మద్యాన్నం　　డి) మజ్జానం

**ఈ కింది పదాలకు (23–24) వ్యతిరేక పదాలను గుర్తించండి.**

23) వివేకం

ఎ) విచక్షణ　　బి) అతెలివి

సి) సవివేకం　　డి) అవివేకం

24) అధమం

ఎ) ఉత్తమం　　బి) చివర

సి) సధమం　　డి) సుగమం

25) 'హాలాహలం' అంటే అర్థం ఏమిటి?

ఎ) అమృతం　　బి) విషం

సి) పెరుగు　　డి) హల్వాలో ఒక రకం

**Directions (26 - 30): Read the following Passage carefully and answer the questions.**

### The Importance of Biodiversity

Biodiversity refers to the variety of life on Earth, including the diversity of species, ecosystems, and genetic variations within species. It is essential for the balance of ecosystems and provides resources that humans rely on, such as food, medicine, and clean air. Forests, wetlands, oceans, and other ecosystems support countless species that interact in complex ways, helping to regulate the environment. Human activities, however, are causing rapid biodiversity loss. Deforestation, pollution, climate change, and overexploitation of resources are among the leading threats. When species go extinct, it can disrupt ecosystems and reduce the availability of resources. For example, bees and other pollinators play a crucial role in food production, and their decline has raised concerns about future crop yields. Protecting biodiversity requires conservation efforts, sustainable practices, and global cooperation. By preserving natural habitats and promoting awareness, humans can help ensure that the richness of life on Earth remains for future generations.

26) What is biodiversity?

ఎ) The genetic makeup of individual species

బి) The variety of life on Earth

సి) The process of photosynthesis

డి) The conservation of natural resources

27) Which of the following is NOT mentioned as a benefit of biodiversity?

ఎ) Food  బి) Medicine

సి) Electricity  డి) Clean air

28) Which human activity is NOT listed as a threat to biodiversity in the passage?

ఎ) Deforestation  బి) Pollution

సి) Conservation  డి) Overexploitation

29) Why are pollinators like bees important, according to the passage?

ఎ) They help regulate the climate

బి) They play a role in food production

సి) They provide clean air

డి) They contribute to renewable energy

30) What is suggested as a way to protect biodiversity?

ఎ) Overharvesting natural resources

బి) Preserving natural habitats

సి) Increasing deforestation

డి) Ignoring climate change

**Direction:** Choose the correct article to complete the sentence below.

31) **-----** Amazon rainforest is often referred to as the "lungs of the Earth" due to its vast production of oxygen.

ఎ) A  బి) An

సి) The  డి) No article needed

32) The students are excited ___ the upcoming field trip to the science museum.

ఎ) at  బి) on  సి) about  డి) for

**Direction:** Choose the correct verb form to complete the sentence below.

33) She usually ___ to the gym after work, but today she decided to go home instead.

ఎ) goes  బి) going  సి) go  డి) gone

34) Which of the following is the **correct** spelling?

ఎ) Recieve  బి) Receive

సి) Recive  డి) Receeve

35) Which of the following words is spelled **incorrectly**?

ఎ) Accommodate  బి) Necessary

సి) Definately  డి) Beginning

36) A person who can speak two languages fluently.

ఎ) Monolingual  బి) Bilingual

సి) Multilingual  డి) Polyglot

37) A person who studies the stars and celestial bodies.

ఎ) Meteorologist  బి) Geologist

సి) Astronomer  డి) Biologist

38) Choose the word that is the **closest** in meaning to "**Fast**."

ఎ) Slow  బి) Quick

సి) Heavy  డి) Weak

39) Choose the word that is the **opposite** in meaning to "**Diligent**."

ఎ) Careful  బి) Lazy

సి) Hard working  డి) Efficient

40) Choose the word that is the **opposite** in meaning to "**Full**."

ఎ) Empty బి) Heavy

సి) Packed డి) Complete

41) Which of the following sentences is **correct**?

ఎ) She don't like to play soccer.

బి) He enjoys swimming on weekends.

సి) They was going to the park.

డి) I seen that movie yesterday.

**Direction:** Fill in each of the numbered blanks (42-45) in the following passage with the most suitable word out of the alternatives given against each number.

In the heart of the city, there is a beautiful park that serves as a (42) __________ for many people. It is a place where children can play, adults can relax, and nature can be appreciated. Every morning, you can see joggers (43) __________ along the paths, while families enjoy picnics on the grass. The park is also home to various species of birds, making it a (44) __________ spot for bird watchers. In the evenings, the setting sun casts a warm glow over the trees, creating a (45) __________ atmosphere that draws visitors from all around.

42) ఎ) shelter బి) haven

సి) trap డి) nuisance

43) ఎ) strolling బి) running

సి) hopping డి) walking

44) ఎ) boring బి) challenging

సి) popular డి) hostile

45) ఎ) chaotic బి) vibrant

సి) peaceful డి) dull

**Direction:** Choose the word/group of words which is **MOST SIMILAR** in meaning to the word/group of words given below.

46) Abundant

ఎ) Scarce బి) Plentiful

సి) Limited డి) Insufficient

47) Benevolent

ఎ) Malevolent బి) Generous

సి) Indifferent డి) Hostile

48) Cautious

ఎ) Reckless బి) Careless

సి) Alert డి) Bold

**Direction:** Choose the word/group of words which is **MOST OPPOSITE** in meaning to the word/group of words given below.

49) Generous

ఎ) Kind బి) Selfish

సి) Altruistic డి) Charitable

50) Victory

ఎ) Defeat బి) Success

సి) Triumph డి) Achievement

51) మౌర్య వంశంలో తొలి చక్రవర్తి ఎవరు?

ఎ) అశోకుడు బి) చంద్రగుప్త మౌర్యుడు

సి) బింబిసార డి) హర్షవర్ధనుడు

52) ఏ యుద్ధంతో భారతదేశంలో బ్రిటిషర్ల పాలనకు బీజం పడింది?

ఎ) ప్లాసీ యుద్ధం బి) బక్సార్ యుద్ధం

సి) పానిపట్టు యుద్ధం డి) హల్దీఘాట్ యుద్ధం

53) భారత రాజ్యాంగ పిత ఎవరు?

ఎ) జవహర్‌లాల్ నెహ్రూ

బి) సర్దార్ వల్లభాయ్ పటేల్

సి) బీఆర్ అంబేద్కర్

డి) మహాత్మా గాంధీ

54) క్విట్ ఇండియా ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?

ఎ) 1942 బి) 1930 సి) 1927 డి) 1947

55) దేశంలో భాష ప్రాతిపదికగా ఏర్పడిన మొదటి రాష్ట్రం ఏది?

ఎ) మహారాష్ట్ర బి) కర్ణాటక

సి) తమిళనాడు డి) ఆంధ్రప్రదేశ్

56) దేశంలో అత్యున్నత చట్టం ఏది?

ఎ) భారత రాజ్యాంగం బి) ఇండియన్ పీనల్ కోడ్

సి) ఆదేశిక సూత్రాలు డి) ప్రాథమిక హక్కులు

57) ఆర్థిక సంఘం ఏర్పాటును నిర్దేశించే భారత రాజ్యాంగ ఆర్టికల్ ఏది?

ఎ) 280 బి) 300 సి) 350 డి) 370

58) భారత దేశానికి అధినేత ఎవరు?

ఎ) ప్రధానమంత్రి

బి) రాష్ట్రపతి

సి) లోక్‌సభ స్పీకర్

డి) భారత ప్రధాన న్యాయమూర్తి

59) రాజ్యసభకు భారత రాష్ట్రపతి ఎంతమందిని నామినేట్ చేస్తారు?

ఎ) 10 బి) 12 సి) 15 డి) 20

60) జాతి, మత, కుల, లింగ, ప్రాంతాల ఆధారంగా వివక్షకు గురికాకుండా రాజ్యాంగం ప్రసాదించిన ఏ హక్కు పౌరులను కాపాడుతుంది?

ఎ) సమానత్వపు హక్కు

బి) స్వేచ్ఛా స్వాతంత్ర్యపు హక్కు

సి) దోపిడీ నుంచి రక్షణ పొందే హక్కు

డి) రాజ్యాంగ పరిహార హక్కు

61) నీటి రసాయన సంకేతం ఏది?

ఎ) $H_2O$ బి) $CO_2$ సి) $O_2$ డి) $H_2SO_4$

62) మానవ శరీరంలో రక్తాన్ని పంపింగ్ చేయడంలో ప్రధానంగా పనిచేసే అవయం ఏది?

ఎ) ఊపిరితిత్తులు బి) కాలేయం

సి) గుండె డి) మూత్రపిండాలు

63) ఆహారాన్ని తయారు చేసుకోడానికి సూర్య కిరణాలను ఉపయోగించుకొని మొక్కలు నిర్వహించే ప్రక్రియ ఏది?

ఎ) శ్వాసక్రియ

బి) జీర్ణక్రియ

సి) కిరణజన్య సంయోగ క్రియ

డి) కిణ్వన ప్రక్రియ

64) కిరణజన్య సంయోగ క్రియలో మొక్కలు ఏ వాయువును గ్రహిస్తాయి?

ఎ) ఆక్సిజన్ బి) కార్బన్‌డైఆక్సైడ్

సి) నైట్రోజన్ డి) ఆక్సిజన్

65) భారతదేశంలో అతి పొడవైన నది ఏది?

ఎ) యమున బి) గోదావరి

సి) గంగ డి) బ్రహ్మపుత్ర

66) ఆసియా ఖండం మిగతా భాగం నుంచి భారతదేశాన్ని విడగొట్టే పర్వతశ్రేణి ఏది?

ఎ) పశ్చిమ కనుమలు

బి) తూర్పు కనుమలు

సి) హిమాలయాలు

డి) ఆరావళి పర్వతాలు

67) 'అయిదు నదుల భూమి' అని ఏ రాష్ట్రాన్ని అంటారు?

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) పంజాబ్

సి) హరియాణా డి) గుజరాత్

68) ప్రపంచంలో అతిపెద్ద ఎడారి ఏది?

ఎ) సహారా బి) అరేబియా ఎడారి

సి) గోబి డి) అంటార్కిటిక్ ఎడారి

69) రెడ్ ప్లానెట్ అని ఏ గ్రహాన్ని అంటారు?

ఎ) శుక్రుడు బి) అంగారకుడు

సి) బృహస్పతి డి) శని

70) చంద్రుడిపై నడిచిన మొదటి వ్యక్తి ఎవరు?

ఎ) యూరీ గగారిన్ బి) నీల్‌ఆర్మ్‌స్ట్రాంగ్

సి) బజ్‌ఆల్డ్రిన్ డి) మైఖేల్ కాలిన్స్

71) ఎస్ఐ పద్ధతిలో బలానికి ప్రమాణం ఏది?

ఎ) జౌలు బి) న్యూటన్

సి) వాట్ డి) పాస్కల్

72) కింది వాటిలో పునరుత్పాదక శక్తివనరు **కానిది** ఏది?

ఎ) సౌరశక్తి బి) వాయుశక్తి

సి) బొగ్గు డి) జలవిద్యుచ్ఛక్తి

73) ఆర్థికశాస్త్రానికి సంబంధించి జీడీపీని విస్తరించండి.

ఎ) గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్

బి) గ్రాస్ డొమెస్టిక్ ప్రైస్

సి) గ్రాస్ డిమాండ్ ప్రైస్

డి) గ్రాస్ డిమాండ్ ప్రోడక్ట్

74) కింది వాటిలో ఉత్పత్తి కారకం ఏది?

ఎ) ద్రవ్యం బి) డిమాండ్ సి) భూమి డి) మార్కెట్

75) కింది వాటిలో వెబ్ డెవలప్‌మెంట్ కోసం ఉపయోగించే ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ ఏది?

ఎ) హెచ్‌టీఎమ్ఎల్ బి) ఎస్‌క్యూఎల్

సి) పైథాన్ డి) పైవన్నీ

76) ఇటీవల భారత్‌లో పర్యటించిన మాల్దీవుల అధ్యక్షుడు?

ఎ) మహ్మద్ ముయిజ్జు

బి) ఇబ్రహీం మహమ్మద్ సోలిహ్

సి) అబ్దుల్లా యమీన్

డి) మహమ్మద్ నషీద్

77) అణ్వాయుధాల రహిత ప్రపంచం కోసం చేసిన కృషికి గుర్తింపుగా 2024కి నోబెల్ శాంతి బహుమతి పొందిన నిహాన్ హిడాంక్యో ఏ దేశానికి చెందిన సంస్థ?

ఎ) అమెరికా

బి) దక్షిణ కొరియా

సి) జపాన్

డి) రష్యా

78) బంజారా విరాసత్ మ్యూజియాన్ని మోదీ ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

ఎ) గుజరాత్ బి) రాజస్థాన్

సి) మహారాష్ట్ర డి) గోవా

79) భారత నూతన చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా ఎవరు నియమితులయ్యారు?

ఎ) ఎస్.పి. ధార్‌కే

బి) అమర్ ప్రీత్ సింగ్

సి) ఎన్.ఎస్. రాజా సుబ్రమణ్యన్

డి) ఉపేంద్ర ద్వివేది

80) ఇటీవల హెజ్‌బొల్లా మిలిటెంట్ గ్రూప్ అధినేత హసన్ నస్రల్లాను ఇజ్రాయెల్ చంపేసింది. హెజ్‌బొల్లా ఏ దేశంలోని మిలిటెంట్ గ్రూప్?

ఎ) పాకిస్థాన్ బి) అఫ్గానిస్థాన్

సి) క్యూబా డి) లెబనాన్

81) 'చాగోస్ దీవుల'ను ఇటీవల మారిషస్‌కు అప్పగించిన దేశం?

ఎ) బ్రిటన్ బి) చైనా

సి) రష్యా డి) స్పెయిన్

82) ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఏ రోజు నిర్వహిస్తారు?

ఎ) సెప్టెంబరు 28 బి) సెప్టెంబరు 29

సి) సెప్టెంబరు 27 డి) సెప్టెంబరు 30

83) భారత ఏవియేషన్ చరిత్రలో తేజస్ తొలి మహిళా ఫైటర్ పైలట్‌గా ఎవరు నియమితులయ్యారు?

ఎ) మేఘన అరోరా బి) శివంగి సింగ్

సి) రష్మీ శర్మ డి) మోహనా సింగ్

84) 2026లో కామన్వెల్త్ క్రీడలు ఎక్కడ జరుగుతాయి?

ఎ) గ్లాస్గో బి) న్యూఢిల్లీ

సి) ఆక్లాండ్ డి) హామిల్టన్

85) గంజాయి సాగును చట్టబద్ధం చేసేందుకు ఏ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం ఆమోదించింది?

ఎ) రాజస్థాన్ బి) గుజరాత్

సి) హరియాణా డి) హిమాచల్‌ప్రదేశ్

86) ఐఐటీ-దిల్లీ తన విదేశీ క్యాంపస్‌ను ఇటీవల ఎక్కడ ప్రారంభించింది?

ఎ) దుబాయ్ బి) అబుదాబి

సి) దోహా డి) టెహ్రాన్

87) మహిళల కనీస వివాహ వయసును 21 ఏళ్లకు పెంచుతూ ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం 2024, ఆగస్టు 28న చట్టం చేసింది?

ఎ) ఉత్తర్‌ప్రదేశ్ బి) హరియాణా

సి) హిమాచల్ ప్రదేశ్ డి) తెలంగాణ

88) ప్రజలను చంపుతున్న తోడేళ్లను పట్టుకోడానికి ఇటీవల ఏ రాష్ట్రం 'ఆపరేషన్ భేడియా' నిర్వహించింది?

ఎ) రాజస్థాన్ బి) గుజరాత్

సి) ఉత్తరాఖండ్ డి) ఉత్తర్‌ప్రదేశ్

89) ఏ దేశం ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత జీవిత సంరక్షణకు 'రైట్ టు డిస్‌కనెక్ట్' పేరుతో కొత్త చట్టాన్ని అమలులోకి తీసుకురానుంది?

ఎ) డెన్మార్క్ బి) స్వీడన్

సి) న్యూజిలాండ్ డి) ఆస్ట్రేలియా

90) 21 నుంచి 60 సంవత్సరాల మహిళలకు అయిదేళ్లలో రూ.50,000 ఇచ్చే 'సుభద్ర' పథకాన్ని ఇటీవల ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు?

ఎ) హరియాణా బి) ఒడిశా

సి) కేరళ డి) గోవా

91) నేషనల్ స్పేస్ డేను ఎప్పుడు నిర్వహిస్తారు?

ఎ) ఆగస్టు 24 బి) ఆగస్టు 23

సి) ఆగస్టు 30 డి) ఆగస్టు 19

92) దేశంలో తొలి రైస్ ఏటీఎమ్‌ను ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

ఎ) ఒడిశా బి) గోవా

సి) పశ్చిమ బెంగాల్ డి) బిహార్

93) దేశంలో అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) చెల్లిస్తున్న తొలి రాష్ట్రంగా ఏది అవతరించింది?

ఎ) ఒడిశా బి) అస్సాం

సి) కేరళ డి) హరియాణా

94) ఎస్‌బీఐ ఛైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

ఎ) చల్లా శ్రీనివాసులు శెట్టి

బి) అశుతోష్ కుమార్ సింగ్

సి) చల్లా శ్రీనివాస కుమార్

డి) చల్లా నారాయణ శెట్టి

95) ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే వంతెనను భారత్‌లోని ఏ నదిపై నిర్మించారు?

ఎ) గంగ బి) బ్రహ్మపుత్ర

సి) చీనాబ్ డి) జీలం

96) మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా ఏ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నారు?

ఎ) జి-20 సదస్సు - భారత్

బి) ఆసియాన్ సదస్సు - లావోస్

సి) బ్రిక్స్ సదస్సు - రష్యా

డి) జీ-7 సదస్సు - ఇటలీ

97) ఇటీవల హరియాణా ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టారు?

ఎ) మనోహర్ లాల్ ఖట్టర్

బి) నాయబ్ సింగ్ సైనీ

సి) మోహన్ చరణ్ మాఝీ

డి) ఒమర్ అబ్దుల్లా

98) ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఇటీవల ఏ సంవత్సరాన్ని 'అంతర్జాతీయ క్వాంటమ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంవత్సరం' గా ప్రకటించింది?

ఎ) 2025 బి) 2026 సి) 2023 డి) 2024

99) రష్యాకి, ఏ దేశానికి మధ్య రెండేళ్లకు పైగా యుద్ధం జరుగుతోంది?

ఎ) ఇరాన్ బి) ఇజ్రాయెల్

సి) ఉక్రెయిన్ డి) బ్రెహెయిన్

100) ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ 2024 విజేత ఎవరు?

ఎ) చైనా	బి) జపాన్

సి) మలేసియా	డి) ఇండియా

101) సునీత ఒక పనిని 20 రోజుల్లో చేయగలదు. సునీత కంటే అక్షర 25% ఎక్కువ పనిమంతురాలు. అయితే ఆ పనిని అక్షర ఎంత కాలంలో పూర్తి చేస్తుంది?

ఎ) 15 రోజులు	బి) 16 రోజులు

సి) 18 రోజులు	డి) 25 రోజులు

102) ఒక వ్యక్తి గంటకు 5 కి.మీ. వేగంతో 15 నిమిషాల్లో ఒక బ్రిడ్జిని దాటితే బ్రిడ్జి పొడవు మీటర్లలో ఎంత?

ఎ) 600	బి) 700

సి) 1000	డి) 1250

103) ఒక వస్తువును రూ.250 లకు కొని, రూ.300 లకు అమ్మితే వచ్చే లాభశాతం ఎంత?

ఎ) 20%	బి) 25%

సి) 30%	డి) 15%

104) 36 మంది విద్యార్థుల సగటు వయసు 14 ఏళ్లు. ఉపాధ్యాయుడి వయసు కలిపితే వారి సగటు వయసు ఒక సంవత్సరం పెరుగుతుంది. అయితే ఉపాధ్యాయుడి వయసు ఎంత?

ఎ) 31 సంవత్సరాలు	బి) 36 సంవత్సరాలు

సి) 51 సంవత్సరాలు	డి) 55 సంవత్సరాలు

105) కిందివాటిలో లీపు సంవత్సరం కానిది ఏది?

ఎ) 1900	బి) 1984	సి) 1960	డి) 1940

106) 20 మంది సభ్యులున్న ఒక గ్రూపు నుంచి 80 కి.గ్రా. బరువు ఉన్న ఒక వ్యక్తిని మార్చి వేరొకరిని తీసుకోవడం వల్ల వారందరి సరాసరి ఒక కి.గ్రా. తగ్గితే కొత్తగా వచ్చిన వ్యక్తి బరువు ఎంత?

ఎ) 53 కి.గ్రా.	బి) 32 కి.గ్రా.


సి) 60 కి.గ్రా.	డి) 55 కి.గ్రా.

107) ప్రశ్నార్థకం స్థానంలో ఉండాల్సిన అంకె/సంఖ్య ఏది?

| | | |
|---|---|---|
| 5 | 21 | 2 |
| 4 | 20 | 6 |
| 8 | 55 | ? |

ఎ) 9	బి) 7	సి) 3	డి) 5

108) ఈ కింది చిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 18	బి) 16	సి) 13	డి) 11

109) ఒక రకం బియ్యం ఖరీదు రూ.15, మరొక రకం బియ్యం ఖరీదు రూ.20. ఈ రెండు రకాల బియ్యాన్ని కొని, వాటిని 2 : 3 నిష్పత్తిలో కలపగా వచ్చే మిశ్రమం ఖరీదు ఒక కిలోకు ఎంత?

ఎ) రూ.18	బి) రూ.18.50

సి) రూ.19	డి) రూ.19.50

110) 15, 24, 32, 45 ల క.సా.గు. ఎంత?

ఎ) 4160	బి) 930	సి) 1440	డి) 1080

111) 30 మంది ఉన్న ఒక తరగతిలో రవి స్థానం కింది నుంచి 24 అయితే పై నుంచి అతడి స్థానం ఎంత?


ఎ) 6	బి) 7	సి) 8	డి) 5

112) ఆవులు, కోళ్లు ఉన్న ఒక గుంపులో కాళ్ల సంఖ్య వాటి తలల సంఖ్య రెట్టింపు కంటే 14 ఎక్కువగా ఉంటే ఆవుల సంఖ్య ఎంత?

ఎ) 5	బి) 7	సి) 10	డి) 12

**సూచనలు (113 – 115): కింది ప్రశ్నలకు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రత్యామ్నాయాల నుంచి సరైన సమాధానాన్ని గుర్తించండి.**

వృత్తరేఖా చిత్రంలో ఒక పరిశ్రమలో మొత్తం రూ.2880 లక్షల బడ్జెట్‌లో వివిధ అంశాలకు కేటాయింపులు ఇచ్చారు.




**113)** జీతాలకు కేటాయించిన డబ్బు ఎంత?

ఎ) రూ.1490 లక్షలు   బి) రూ.1320 లక్షలు

సి) రూ.1152 లక్షలు   డి) రూ.1600 లక్షలు

**114)** జీతాల కేటాయింపులో బీమా, సాంఘిక భద్రత కేటాయింపును తీసివేయగా వచ్చేవి ఏ కేటాయింపునకు సమానం?

ఎ) ఇతరాలు   బి) వైద్య ఖర్చులు

సి) క్యాంటీన్   డి) ఏదీకాదు

**115)** క్యాంటీన్, ఇతరాలకు కలిపిన కేటాయింపులు ఏ కేటాయింపుల్లో సగం?

ఎ) బీమా, సాంఘిక భద్రత   బి) జీతాలు

సి) వైద్య ఖర్చులు   డి) ఏదీకాదు

**116)** **ప్రకటన:** హైదరాబాదు అవుటర్ రింగురోడ్డుపై ప్రాణాంతక ప్రమాదాల కారణంగా దానిని మూసివేయాలా?

**వాదన:** 1) అవును, ప్రజల ప్రాణ రక్షణ దృష్ట్యా మూసివేయాలి.

2) కాదు, తగిన రక్షణాత్మక చర్యలను అమలు చేయాలి.

ఎ) వాదన 2 మాత్రమే సరైనది

బి) వాదనలు 1, 2 సరైనవే.

సి) వాదనలు 1, 2 సరైనవి కాదు.

డి) వాదన 1 మాత్రమే సరైనది

**117)** **ప్రకటన:** గ్రామీణ ప్రాంతాల్లో చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలా?

**వాదన:**1) అవును, గ్రామీణ ప్రజలు సృజనాత్మకత కలిగినవారు.

2) అవును, ఈ ప్రక్రియ కొంత వరకు నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుంది.

ఎ) వాదన 2 మాత్రమే సరైనది

బి) వాదనలు 1, 2 సరైనవే.

సి) వాదనలు 1, 2 సరైనవి కాదు.

డి) వాదన 1 మాత్రమే సరైనది

**సూచనలు (118 – 120): కింది ప్రశ్నలకు ఇచ్చిన ప్రత్యామ్నాయాల నుంచి సరైన సమాధానాన్ని గుర్తించండి.**

**118)** ఆఫీసుకి ఆలస్యం అయిపోయింది. ముఖ్యమైన మీటింగ్ ఉంది. హడావిడిగా పరుగులు పెడుతున్నారు. అప్పుడు దారిలో ఎవరో ఎక్కువ బరువుతో మోయలేక బ్యాగులు జారిపోతూ అవస్థలు పడుతూ కనిపించారు. అప్పుడు మీరు ఏం చేస్తారు?

ఎ) ఆఫీసుకు ఆలస్యం అయినా ఫర్లేదని సాయం చేస్తారు.

బి) ఆఫీసుకు అయ్యే ఆలస్యం మీద పెద్ద ప్రభావం చూపదు అనుకుంటే సాయం చేస్తారు.

సి) సాయం చేయలేకపోతున్నందుకు క్షమాణలు చెప్పి ఆఫీసుకి వెళ్లి పోతారు.

డి) ఏమీ పట్టించుకోకుండా ఆఫీసుకి వెళ్లిపోతారు.

119) ఆఫీసులో ముఖ్యమైన ప్రాజెక్టు మీద వర్క్ చేస్తున్నారు. ఇంతలో మీ స్నేహితుడి ఫోన్ కాల్ వచ్చింది. అప్పుడు ఏం చేస్తారు?

ఎ) కాల్ పట్టించుకోకుండా వర్క్ చేసుకుంటారు.

బి) కాల్ ఆన్సర్ చేసి కొద్దిసేపు మాట్లాడి మళ్లీ వర్క్ చేసుకుంటారు.

సి) కాల్ కట్ చేసి మళ్లీ మాట్లాడతా అని మెసేజ్ పెడతారు.

డి) స్నేహితుడు కాబట్టి కాల్ తీసి అతడు మాట్లాడినంత సేపు మాట్లాడతారు.

120) వంట చేస్తున్నారు. ముఖ్యమైన పదార్థం అందులో వేయలేదని వంట మధ్యలో మీకు గుర్తుకు వచ్చింది. అప్పుడు ఏం చేస్తారు?

ఎ) వంట ఆపేసి, యాప్‌లో ఆర్డర్ పెట్టి భోజనం తెప్పించుకుంటారు.

బి) వెంటనే వేగంగా దుకాణానికి వెళ్లి ఆ పదార్థాన్ని కొనుక్కొచ్చి అందులో వేస్తారు.

సి) మరో ప్రత్యామ్నాయ పదార్థాన్ని వేసి వంటను మెరుగు పరచడానికి ప్రయత్నిస్తారు.

డి) పెద్ద ప్రభావం చూపదులే అనుకుంటూ ఆ పదార్థం లేకుండానే వంట పూర్తి చేసేస్తారు.

★ ★ ★

# ఈనాడు జర్నలిజం స్కూలు

రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్ - 501 512

## పేపరు- 2
## తెలుగు భాషా నైపుణ్యాలు

సమయం: గంట

మార్కులు: 40

కింద ఇచ్చిన మూడు ప్రశ్నల్లో ఏవైనా రెండింటికి సమాధానం రాయండి.

1 నిత్యావసరాలైన పాలు, పప్పులు, బియ్యం, వంట నూనెలను విష పదార్థాలతో కల్తీ చేస్తున్నారు. అవి ఆరోగ్యానికి పెనుముప్పు కలిగిస్తాయనే వార్తలు ఇటీవల ఎక్కువగా వెలుగు చూస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ అంశాల్ని విపులంగా, తగిన ఉదాహరణలతో చర్చిస్తూ ఒక వ్యాసం చదివించే రీతిలో రాయండి.

2. మీరు మెచ్చుకునే ఒక సినిమా నటి లేదా నటుని గురించి రాయండి. వారు నటించిన పాత్రలు పేర్కొంటూ, అవి ఎలా మీ మెప్పు పొందాయో సోదాహరణంగా వివరించండి.

3. ఇటీవల వానలు, వరదలు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేశాయి. ఎందరెందరో సకాలంలో స్పందించి బాధితుల్ని ఆదుకున్నారు. మీరు ప్రత్యక్షంగా పాల్గొన్న లేదా తెలుసుకున్న అలాంటి సహాయక చర్యల్ని వివరిస్తూ మీ సోదరికి ఒక లేఖ రాయండి.

+++

# ఈనాడు జర్నలిజం స్కూలు

రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్ - 501 512

## పేపరు- 3
## వర్తమాన వ్యవహారాలు

సమయం: గంట | మార్కులు: 40

ఈ కింది ప్రశ్నల్లో ఏవైనా రెండింటికి సమాధానం రాయండి.

1. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-పాలస్తీనా-లెబనాన్ యుద్ధాలకు కారణాలేంటి? అవి త్వరగా ముగిసే అవకాశాలున్నాయా? ప్రపంచ దేశాలపై వీటి ప్రభావమేంటి... చర్చించండి.

2. తిరుమల లడ్డూ ప్రసాదం ఇటీవల ఎందుకు వివాదాస్పదమైంది? టీటీడీ స్పందన, సిట్ దర్యాప్తు సహ తాజా పరిణామాలు రాయండి.

3. ఇటీవలి విజయవాడ వరదలకు ప్రధాన కారణమేంటి? బాధితులను ఆదుకోవడంలో, పునరావాసం కల్పించటంలో ప్రభుత్వం స్పందించిన తీరును వివరించండి.

4. తెలంగాణలో 'హైడ్రా' ఏర్పాటు వెనక లక్ష్యమేంటి? అది తీసుకుంటున్న చర్యలపై ప్రజా స్పందనను మీరెలా విశ్లేషిస్తారు?

5. తెలంగాణలో గ్రూపు-1 పరీక్షల నిర్వహణపై నెలకొన్న వివాదమేంటి? అభ్యర్థులూ నిరుద్యోగుల వాదనలు, ప్రభుత్వ స్పందనలోని మంచిచెడులను చర్చించండి.

✦ ✦ ✦

# ఈనాడు జర్నలిజం స్కూలు

రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్ - 501 512

సమయం: గంట

## పేపరు - 4
## అనువాదం

మార్కులు: 20

కింద ఇచ్చిన రెండు ఆంగ్ల వార్తల్లో ఏదైనా ఒక దానిని ఈనాడు పత్రికలో ప్రచురణకు అనుగుణంగా అనువదించండి.

### Setback For Arvind Kejriwal In PM Modi Gujarat University Degree Case

The Supreme Court today dismissed the petition filed by former Delhi Chief Minister and Aam Aadmi Party (AAP) chief Arvind Kejriwal, challenging the criminal defamation case against him over remarks he made about the educational qualifications of Prime Minister Narendra Modi.

The defamation case, filed by Gujarat University, stems from comments made by Mr Kejriwal in public and during press conferences, where he questioned the validity of Prime Minister Modi's academic credentials, specifically his degree from Gujarat University. These remarks were perceived by Gujarat University as derogatory and damaging to its reputation. Consequently, the university's registrar Piyush Patel filed a criminal defamation suit against both Mr Kejriwal and AAP leader Sanjay Singh.

The case first took shape in 2016, when the Central Information Commission (CIC), in response to Mr Kejriwal's demand for transparency, directed the Delhi University and Gujarat University to disclose details about PM Modi's degree. However, in a counter-move, the Gujarat High Court upheld the CIC's order in July 2016, preventing the release of the information.

Mr Kejriwal's current plea to the Supreme Court came after the Gujarat High Court dismissed his earlier petition in February. He sought the quashing of the criminal defamation summons issued against him by a trial court in Gujarat, which had directed him to appear for questioning over his comments on PM Modi's educational qualifications. His co-accused, Sanjay Singh, had also filed a similar plea challenging the proceedings. However, a Supreme Court bench comprising Justices Hrishikesh Roy and SVN Bhatti firmly dismissed Mr Kejriwal's petition.

## 2. Salman Khan should apologize in the temple of the Bishnoi community: Anup Jalota on the Salman-Bishnoi issue

Salman Khan is currently facing a challenging situation marked by multiple threats against his life. Recently, there was a shooting incident outside his residence, which heightened concerns about his safety. Meanwhile, the Lawrence Bishnoi gang has made explicit demands, suggesting that Salman should visit a temple of the Bishnoi community to apologize for the alleged killing of a blackbuck, a crime for which he was previously convicted.

In a recent conversation with media Bhajan Samrat Anup Jalota commented on the ongoing situation involving Salman Khan and the demands made by the Lawrence Bishnoi gang. He stated that the question of whether or not Salman actually killed the blackbuck should be set aside. Instead, Jalota emphasized that Salman should go to the temple of the Bishnoi community to apologize, suggesting that this is no longer a matter of personal pride or ego.

However, Salman Khan's father, Salim Khan, firmly stated that his son should not apologize, as Salman has not killed any animal. Salim emphasized that since Salman has not committed any offense, there is no reason for him to apologize.

Somy Ali, who dated Salman Khan for several years in the 90s, spoke out in an interview with a news channel, questioning why he should apologize for something he was unaware of. She described it as unreasonable to expect someone to apologize for an unintentional act. Somy noted that it's not a matter of ego; rather, she highlighted the need for peace.

On the work front, Salman will be next seen in the action film 'Sikandar', directed by AR Murugadoss and produced by Sajid Nadiadwala. The film is scheduled for a theatrical release on Eid 2025.

✦ ✦ ✦